# దిక్కులేనివారు

## పావులూరి శివాజీ




పూల మొక్కలకి నీళ్ళు పోస్తున్న బాబీ దగ్గరకి ఒక రబ్బర్ బంతి దొర్లుకుంటూ వచ్చి ఆగింది. బాబీ నీళ్ళ పైప్ పక్కన పడేసి బంతిని అందుకోబోయాడు.

ఇంతలో "ఏయ్! బంతి నాది.. ఆ బంతి నాది.." అంటూ ఆ ఇంటిలో నుంచి పరుగిడుకుంటూ వచ్చాడు చంటి. అమ్మా, నాన్నలకి ఈ మధ్యనే పుట్టాడు చంటి. భూమికి జానెడెత్తయినా లేడు. తెల్లటి సూటు బూటులో నెలవంకలా ముద్దుగా మురిపెంగా ఉన్నాడు.

వాడంటే బాబీకి వల్లమాలిన ప్రేమ! ఎత్తుకుని ముద్దాడాలనిపించింది. ఎందుకో జంకు.. ఏం?? వాడు తన తమ్ముడేగా? ముద్దు పెట్టుకుంటే ఎవరేమంటారు.. అనుకుని బంతి అందుకుంటున్న చంటి భుజం మీద చెయ్యేశాడు.

బాబీని చూస్తేనే అలర్జిటిక్‌గా ఫీలయ్యే చంటి, "నా మీద బురద చేతులేస్తావా?.." అంటూ ఫైరయ్యాడు. వాడికి తోచిన భాషలో తిట్టాడు.

"అన్నని పట్టుకుని అంతలేసి మాటలంటావా..?" అంటూ బాబీ వాడి భుజం మీద ఒక్కటి చరిచాడు.

అంతే.. పక్క బిల్డింగ్‌కి వినిపించేలా భారీ ఎత్తున చంటి ఏడుపు స్టార్టయింది. అది ఎక్కడో కిచెన్‌లో కాయగూరలు తరుగుతున్న తల్లికి వినిపించింది. కొంగు బిగుతుగా చుట్టుకుంటూ పరుగు పరుగున వచ్చింది.

తల్లిని చూసి చంటి ఏడుపు రెట్టించాడు.

ఒక్క ఉదుటున వచ్చి వాడ్ని రెండు చేతుల్తో ఎత్తుకుని చంకన వేసుకుందామె.

"నాన్నా! చిట్టీ! నాకన్నా! ఏమైంది నాన్నా.. ఏమైంది నీకు.." అడుగుతోందామె. వాడు ఏడుస్తూ సగం సగం చెబుతున్నాడు.

"అమ్మా! నన్ను... నన్ను... బాబీ.. బాబీ.." గుక్కపట్టి అంటుండగా బాబీనే ఏదో చేశాడని గ్రహించిన తల్లి బాబీ వంక క్రూరంగా చూసింది.

"ఏం చేశావురా నా చిట్టి కన్ననీ..." అంది.

"అమ్మా! వాడు నన్ను తిట్టాడు.." చెప్పాడు బాబీ భయం భయంగా.

"లేదమ్మా! వాడే నా భుజం మీద మట్టి పూశాడు. కావాలంటే చూడు.." అంటూ భుజం తిప్పి చూపించాడు చంటి.

నిజమే! చంటి భుజం మీద బాబీ చేతి ముద్రే వుంది.

ఒక చేత్తో చంటిని గట్టిగా పట్టుకుని మరో చేత్తో బాబీని ఎడాపెడా వాయించడం మొదలు పెట్టిందామె. తనని అమ్మ అంతలా కొడుతున్నా అడ్డుచెప్పే వాళ్ళెవ్వరూ కనిపించలేదు బాబీకి.

"ఒద్దమ్మా! కొట్టొద్దమ్మా.. ఇంకెప్పుడూ తప్పు చెయ్యను.." ప్రాధేయపడుతున్నాడు బాబీ.

చంటి ఏడుపు బాబీకి ప్రమోటవ్వటంతో చంటి సద్దుమణిగాడు. అయినా ఆమె కొట్టడం ఆపలేదు. " నా కొడుకు డ్రెస్‌లూ అవీ చూసి నీకు మొదట్నించి కుళ్ళురా.. పో! నీ దిక్కున్న చోటికి వెళ్ళు.. ఇంకెప్పుడూ ఈ కాంపౌండ్ ఛాయల కనిపించమాక.. వెళ్ళు!" అంది ఎర్రబడ్డ కళ్ళతో.


"లేదమ్మా! ఇంకెప్పుడూ తప్పు చెయ్యను. నేనెక్కడికీ వెళ్ళను.. వెళ్ళను.. వె..ళ్ళ... ను..."

అర్ధరాత్రి బాబీ అరుపులకి ఉలికిపాటుగా నిద్ర లేచాడు పనిమనిషి రామయ్య.

బాబీ ఇంకా అరుపులు ఆపలేదు. బెడ్‌మీద ఇటూ అటూ కొట్టుకుంటున్నాడు. రామయ్య కంగారుగా దగ్గరకి వెళ్ళి బాబీని కుదిపి నిద్ర లేపాడు.

## వేలంటైన్స్‌డే నాడు రవీనా పెళ్ళి!

ప్రేమికుల పర్వదినం నాడు నటి రవీనాటాండన్ పెళ్ళి జరుగనుందని బోగట్టా! తమ ప్రేమ వివాహం ఎంతోమంది ప్రేమికులకు ఆదర్శం కావాలన్న ఉద్దేశంతో రవీనా ఈ పనికి పూనుకుందని తెలుస్తోంది. అయితే సిమ్రాన్ తన పెళ్ళికి కమలహాసన్, రాజుసుందరంలని తప్ప తమిళ సినీజనాల్నందరినీ పిలిచినట్లుగానే రవీనా అక్షయకుమార్‌ని తప్ప మిగతావారందరినీ పిలిచే ఏర్పాట్లు లేకపోలేదని ఆమె స్నేహితులు చెబుతున్నారు.



బాబీ ముఖం చెమటల్తో నిండిపోయింది. లేచి కూర్చుని కళ్ళు ఒత్తుకున్నాడు. రామయ్య కళ్ళలోకి దీనంగా చూశాడు.

"ఏమైంది నాయనా! పాడు కలేమైనా వచ్చిందా? నే పక్కనున్నాగా పండుకో.. రేపయిందంటే మీ నాయన వత్తాడులే.." అంటూ కొద్దిసేపు బుజ్జగించి పక్కనే చాప మీదికి తిరిగి చేరాడు.

కళ్ళు మూసుకోటంతోనే గురక మొదలయింది రామయ్యకి.

బాబీకి నిద్ర సంగతి అటుంచి కళ్ళు మూతలు కూడా పడటం లేదు. కారణం - కల వలన కలిగిన షాక్ కంటే...

గత రోజు అమ్మ బిడ్డని ప్రసవించిందన్న షాక్!!

* * *

సరోజినీదేవి హాస్పిటల్.. మూడో నెంబర్ వార్డులో పేషెంట్స్‌కి కేటాయించబడ్డ ఓ గదిలో..

"ఏవండీ! ఎక్కడికి వెళ్తున్నారు?" అంది భార్య తన పురిటి బిడ్డకి దగ్గరగా జరుగుతూ.

"ఇంటి దగ్గర బాబీ ఒక్కడే ఉన్నాడుగా.. వాణ్ని స్కూలు దగ్గర దిగబెట్టి వస్తాను.." చెప్పాడు ఆమె భర్త రామారావు.

"వాణ్ని దిగబెట్టాలిసింది స్కూలు దగ్గర కాదండీ.."

"మరి?"


"మనం ఎక్కడి నుంచైతే తీసుకొచ్చామో తిరిగి అక్కడ..."

"అన్నపూర్ణా!?"

"అవునండీ! బాగా ఆలోచించే చెప్తున్నాను.."


"ఇప్పుడు వాడు మనకేం అడ్డమొచ్చాడని?"


"ఇప్పుడు కాకపోయినా రేపటి రోజు.. ఒక్కసారి ఈ ప్రపంచాన్ని చూడండి.. మనుషుల్ని చూడండి.. ఉరుకులు, పరుగుల్తో కూడిన జీవన వేగాల్ని చూడండి.. ఇదంతా దేనికోసం అంటారు.. మనవా మధ్యతరగతి జీవితాలు... ఈ కాలంలో ఒక్క మనిషిని పెంచి పోషించగలగటమే అంతంత మాత్రం... మన రక్తం పంచుకుని, మన మాంసం పంచుకుని పుట్టిన బిడ్డ వీడు.. ఎవరో కని వదిలేసినవాడు, వాడు! రేపటి రోజున మన బిడ్డకి అందవలసిన సుఖసంతోషాల్ని సగం చీల్చి వాడికి పంచివ్వాల్సిందేగా.. ఆస్తుల సంపాదనే కాకపోయినా, ఆట వస్తువులైనా సరే.."



## పుర్రెకో బుద్ధి!

తమకు కోపం వచ్చినప్పుడల్లా సినిమావాళ్ళ మీద ఆ కోపం చూపించడం అలవాటైపోయింది తమిళ రాజకీయ జనానికి. ఎవరికి చేతనైనట్లు వాళ్ల సినీ ప్రక్షాళన చేపట్టడానికి నడుం బిగించి మరీ ముందుకు వస్తున్నారట. ఒక నాయకుడు టైటిల్స్ మార్చాలని పట్టుపడితే, మరో నాయకుడు కథను మార్చమంటాడు, మరో నాయకుడు హీరోయిన్ సరైన డ్రస్సులేసుకోలేదు కాబట్టి, అవీ మార్చాల్సిందేనంటాడు, ఇంకొకాయన హీరో సిగరెట్ తాగడం నాకిష్టం లేదు, కాబట్టి దాన్ని మార్చమంటాడు... ఇప్పుడు తాజాగా తమిళ పాటల్లో ద్వంద్వార్థాలు వస్తున్నాయి కాబట్టి రచయితల తీరు మారాలని, లేని పక్షంలో వాళ్ళ ఇంటి ముందుకొచ్చి తమ కార్యకర్తలతో గొడవ చేస్తామని ఓ నాయకుడు హెచ్చరించాడు. దీంతో తమిళ అగ్ర హీరోలు సైతం ఈ రాజకీయ డ్రామాకి ఎలా తెర దించాలా? అని తల పట్టుకుంటున్నారు. దీని గురించి చెప్పమంటే "ఏం చేద్దాం పుర్రెకో బుద్ధి! వీళ్ళున్నారని జనాలకి గుర్తు చేయడం కోసం మామీద చూపిస్తున్నారు. ఎలక్షన్ రానీయండి. వీళ్ళ తిక్క కుదురుస్తాం!" అని ఓ నటుడు ఘాటుగానే వ్యాఖ్యానించాడు. మన తెలుగు నటులకి ఈ తంటాలు లేవులెండి!





## పాపం ప్రకాష్‌రాజ్!

ప్రకాష్‌రాజ్‌కి తెలుగు సినిమా నిర్మాతల సంఘం 15 లక్షల రూపాయలు జరిమానా వేసినట్లు టాలీవుడ్ బోగట్టా! మహేష్ హీరోగా తీస్తున్న 'అర్జున్' సినిమా షూటింగ్‌కి ప్రకాష్‌రాజ్ సరిగ్గా రాకుండా ఇబ్బంది పెట్టడం వల్ల తనకు లక్షల్లో నష్టం వాటిల్లిందని నిర్మాత రమేష్‌బాబు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదును పరిశీలించిన సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకుందట! ప్రకాష్‌రాజ్ 'ఆంధ్రావాలా' షూటింగ్‌కి ఇలాగే ఇబ్బంది పెట్టినట్లు వినికిడి.

రామారావు ఆలోచనలో పడ్డాడు.

"అంటే.. నువ్వనేది...."

"ఇన్నాళ్ళు పెంచి పోషించాం చాలు.. అంతగా మమకారం చంపుకోలేకపోతే మనం అప్పుడప్పుడూ ఆ అనాథాశ్రమానికి వెళ్తూ ఉందాం... వాడి మంచి చెడులు చూసి తోచిన మేరకు సహాయం అందిద్దాం.. అంతేకానీ, మనకంటూ బిడ్డ పుట్టాక్కూడా వాడి బాధ్యత మోయాలనుకోటం సరైన పద్ధతి కాదు.."

"నిర్ణయం సరైనదే అంటావా అన్నపూర్ణా.."

"నూటికి నూరుపాళ్ళు.."

"ఇన్నేళ్ళు మన మధ్య తిరిగినందుకో ఏమో.. ఇప్పుడు వాడ్ని వదిలేయాలంటే.."

"నాకు మాత్రం మనసొప్పుతుందా ఏమండీ! ఆ మాటకొస్తే మీకంటే వాడ్ని నేనే ఎక్కువగా ప్రేమించాను. కానీ, ఇప్పుడు మన ముందున్నది ప్రేమ, మమకారాలు, గొడ్డుకారాలు కావు. మన బిడ్డ భవిష్యత్!

ఎవరో దారేపోయేవాడ్ని తెచ్చి నానోటి దగ్గర కూడు తీసేస్తారా అమ్మా! అంటూ రేపు మనవాడు మనల్ని నిలదీస్తే?"

భార్య మాటలు సూదుల్లా గుచ్చుకున్నాయి రామారావుకి.

అంతా అయోమయంగా వుంది. ఓ వైపు అయిదేళ్ళ పాటు పెంచిన బిడ్డ! మరోవైపు కన్నబిడ్డ! లేక లేక పుట్టిన బిడ్డ! పెళ్ళయ్యాక ఇన్నేళ్ళకి దేవుడు కనికరించి ఇచ్చిన వరం...!

తన అరకొర జీతంతో కుటుంబాన్ని సంతోషపరచగలిగీ, ఆ పైన భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకోవటం అంటే కొంత త్యాగం (?) తప్పదు.

ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చి అన్నాడు రామారావు "నువ్వు చెప్పినట్టే చేస్తాను పూర్ణా.." అని,

* * *

బాబీకి తన తల్లిదండ్రులెవరో తెలియదు. ఏడాది బాలుడుగా ఉన్నప్పుడు మునిసిపాలిటీ వాళ్ళకి దొరికి ఓ అనాథాశ్రమంలో చేర్చబడ్డాడట. నాలుగేళ్ళు అక్కడే గడిచింది. అంతలో.. ఇప్పుడున్న అమ్మానాన్నలకి అప్పట్లో బిడ్డలు కలగలేదట. కనీసం ఓ అనాథ పిల్లాడ్నయినా తెచ్చి పెంచుకుందామన్న నిర్ణయానికొచ్చి తనని దత్తత చేసుకున్నారు. తనకి మంచి మంచి డ్రెస్‌లు తొడిగారు. ఇంగ్లీష్ కాన్వెంట్‌లో చేర్పించారు. మూడు చక్రాల సైకిలు, ఆడుకో టానికి కీ ఇచ్చి నడిపే కార్లు, రైళ్ళు.. వేటికీ కొదవ లేదు. పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, స్కేళ్ళు.. అన్నీ క్లాస్‌లో అందరికంటే తన వస్తువులే తళతళ లాడాయి.

నాన్న ఆఫీస్ నుంచి వస్తూ పోతూ తనని స్కూటర్ మీద పికప్ చేసుకుంటాడు. రోజుకు రెండు ఐస్‌క్రీంలు - ఇంటికెళ్ళగానే అమ్మ పెట్టే స్వీట్లు - ఏ రోజు తనకి బాధగా గడిచేది కాదు. తనని కనకపోయినా అమ్మా నాన్నలకి తనే సర్వస్వం అన్న గారాబం...

కాని, ఈ మధ్య అమ్మకి ప్రెగ్నెన్సీ అని ఇల్లంతా పండుగ చేసుకుంటుంటే తనకి అర్థం కాలేదు. తనకంటే, తనని మించిన అన్ని హక్కులతో ఈ ఇంటి అసలు వారసుడు రానున్నాడని...!

అదే గత రోజు నిజమయింది. అమ్మకి బాబు పుట్టాడు. నాన్న సంబరంగా వచ్చి రామయ్యకి, తనకి పండ్లు ఇచ్చి వెళ్ళిపోయాడు.

ఇక అమ్మా నాన్నా తనని చూడనట్టేనా? ఇంతకు ముందులా రెండు ఐస్‌క్రీములు, కొత్త పెన్నులు, ఆటవస్తువులు కొనివ్వరు.. ఒక వేళ కొనిచ్చినా అమ్మకి పుట్టిన బాబు ఒప్పుకోడు.. 'తనవి' అంటాడు. తను ఘర్షణపడబోతే అమ్మకి కంప్లయింట్ ఇస్తాడు.

అప్పుడు అమ్మ చీవాట్లతో ఆపుతుందా.. లేక నిజంగానే.. ఎవరో కని పడేసినవాడివి.. ఇంతకాలం చేరదీసినది చాలు.. నీ దోవన నువ్వెళ్ళిపో అంటుందా...?


తను కన్న కలే నిజం కానుందా?

లేదు! తను ఏదయినా భరించగలడు.. ఎన్నయినా భరించగలడు... అమ్మ, నువ్వు నా బిడ్డవి కాదు పో అనటం మాత్రం భరించలేడు! అనుకున్నాడు బాబీ.

ఆ చిన్న మనసుకి ఆత్మాభిమానం అనే పదం తెలియకుండానే హృదయంలో నించి జనించిందో లేక, ఇంతకాలం పాటు అమ్మ తానే అయి పెంచిన అమ్మకాని ఆ అమ్మపట్ల విడదీయరాని అనుబంధం ఏర్పడిందో! ఆ క్షణాన అతడో కఠిన నిర్ణయానికొచ్చాడు.

తల్లి కోరిక మేరకు కైలాసనాథుడి ఆత్మలింగం కోసం రావణాసురుడు హృదయం నుంచి నవనాడులువెలికి గుంజి వీణాగానం ఆలపించినంత కరుడుగట్టిన వదనంతో, తన నోట్‌బుక్‌లో నుంచి ఓ తెల్లకాగితాన్ని చించి పాళీ విదిలించాడు.

"ప్రియమైన అమ్మకు, నాన్నకు! ఇలా జరుగుతుం దని నేననుకోలేదు. మీకు బాబు పుడతాడని ముందే తెలిస్తే, అప్పుడే నాకు ఇంతో అంతో ఊహ ఉండుంటే నేను మీతో వచ్చేవాడ్ని కాను. ఇప్పటికే నా కోసం, నా బొమ్మల కోసం, నా ఫీజుల కోసం నాన్నగారి జేబులో డబ్బంతా ఖర్చు చేశాను. మీకు పుట్టిన బాబుకి లోటు చేశాను. అమ్మా! నాన్నా! ఏమీ అనుకోకపోతే ఒక మాట అడుగుతాను.. మీకు పుట్టిన బాబుని నేను "తమ్ముడు" అనవచ్చా.. తమ్ముడు నన్ను



## (పళ్ల) ముడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | |
| 4 | ■ | | ■ | 5 | | ■ |
| 6 | | | ■ | ■ | ■ | 7 |
| | ■ | ■ | 8 | ■ | 9 | |
| రూ.7 | | 11 | | | ■ | |
| | ■ | | ■ | 13 | 14 | |
| 15 | | | | ■ | | ■ |

**పజిల్ చేరవలసిన తేదీ**

**10-01-2004**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

## ఆధారాలు:

**కూర్పు : గుమ్మా ప్రసాదరావు**

### అడ్డం

1. వేమన పద్యంలో ఇసుక
3. ఇది చేసిన మేలు తల్లి కూడా చేయదట
5. ఇది ముదిరితే శాంతి అవుతుంది
6. కప్పుకొను వస్త్రము
9. శాఖ, స్త్రీ
10. ఒక రకం ధాన్యం యవనులు తినేవారా?
13. ఇది రాత్రి కాదు అంటే విరోధమే
15. చివర మదమున్నా సంతోషమే

### నిలువు

2. విసనకర్ర
3. హృదయం ఉంది కాబట్టి కోరిక తప్పదు
4. ఎటు నుంచి పరికించినా ఇంతే
7. అప్పుడే పితికిన పాలు
8. నూలుకోలు, కాని కోల్పోతే పత్తి వడికిన పోగు దొరుకును
11. వెల్లువ
12. చివర
14. మూడడుగులు

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ..................................................

చిరునామా..............................................

..................................................

..................................................

పిన్‌కోడ్ : | | | | | | |

**17-12-2003 (గళ్ళ) 'ముడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. కె. సునంద, నాగర్‌కర్నూలు
2. వి. విష్ణుప్రియ, చీరాల
3. కె. సాంబశివరావు, చుండూరు
4. వి.ఆర్. వసంత, పాలకొల్లు
5. కె. ఎస్. సుందరమూర్తి, నల్గొండ

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | వా | కొ | ను | ■ | త | గు |
| వ | ■ | ట్ట | ■ | ము | ప్పు | ■ |
| సం | ద | డి | ■ | ■ | ■ | ఆ |
| తం | ■ | ■ | గు | ■ | దా | ది |
| ■ | తా | క | ట్టు | ■ | ■ | తా |
| మా | ■ | స | ■ | వి | రా | ళం |
| పు | న | రు | క్తి | ■ | గి | ■ |

"అన్నయ్యా" అంటాడా.. అలా అనటానికి, పిలిపించుకోటానికి ఇంక నేను ఉండనుగా.. మీకు అదనపు ఖర్చు కాకూడదని, ఏ విషయంలోనూ మీరు నన్ను ఎందుకు నెత్తిన వేసుకున్నారా... భగవంతుడా! అనుకోకుండా వుండాలనీ నేను వెళ్ళిపోతున్నాను. అమ్మా, నాన్నా ఎవ్వరూ లేరని సముద్రంలో దూకిగాని, ఎత్తైన కొండమీది నుంచి దూకి చనిపోవటం లాంటి పనులు చెయ్యను. ఎక్కడో ఒక చోట వుండి కష్టం చేస్తాను. ఎక్కువ డబ్బులు సంపాదించి ఏదో ఒక రోజు మిమ్మల్నీ, తమ్ముడ్నీ చూడటానికి వస్తాను. అప్పుడు నాన్న జేబులో డబ్బులు ఖర్చుపెట్ట నివ్వను.

ఇంతే సంగతులు

ఇట్లు,

బాబీ.

చీటీని ఒద్దికగా మడిచి తండ్రి బుక్స్ పెట్టుకునే టేబిల్ మీద పెట్టాడు. మిగిలిన బట్టలు తమ్ముడికుంటాయని రెండు జతలు మాత్రం తీసి కవర్‌లో పెట్టుకున్నాడు. ఓమారు ఇల్లంతటినీ కలియజూశాడు.

తన బెడ్ పక్కనే చాపమీద ముడుచుకుని పడుకున్న రామయ్యని చూశాడు. ఎందుకో ఆ క్షణాన.. 'పీడకలొచ్చిందా నాయనా!' అంటూ ఆప్యాయంగా లాలించిన ఆ రామయ్య బిడ్డనైనా కాకపోతినే! అనిపించింది.

నెమ్మదిగా అడుగులో అడుగేసుకుంటూ బయటికి నడిచాడు.

తన బ్రతుకు మాదిరిగా చిక్కటి చీకటి రోడ్లన్నీ. రెండు సందులు దాటాక స్ట్రీట్‌లైట్స్ అక్కడక్కడా అరకొరగా వెలుగుతున్నాయి.

రైల్వేస్టేషన్ దగ్గిరకి నడిచాడు బాబీ. ఎక్కడిదో ఒక రైలు కనిపించింది. బాబీ భయం భయంగా వెళ్ళి ఓ కంపార్ట్‌మెంట్‌లో కూర్చున్నాడు. ఆ కంపార్ట్‌మెంట్‌లో...

మనుషులన్న మూగవాళ్ళెవ్వరూ లేరు అయినా బాబీని ఎవ్వరూ పలకరించలేదు..

ఇంత రాత్రివేళ తోడు లేకుండా ఎక్కడికి.. అనిగానీ,

మీ వాళ్ళు ఎవరు? అనిగానీ, ఎవ్వరూ అడగ లేదు. అడిగినా ఆ పసివాడి దగ్గర సమాధానం లేదు.

"అదిగో .. అదేనా...

ప్రాతఃకాల పిల్లవాయువు అల్లరి తెమ్మెరలు..

ఏ కొండల మాటున దాగెనో కదా!

ఉదయభానుడి వెలుతురు కిరణములు!" అంటూ, శోధిస్తూ, చీకటిని ఛేదిస్తూ నిర్దేశించిన గమనం వైపు దూసుకెళ్తోంది రైలు.

మరోవైపు...

రామారావు వడివడిగా అడుగులు వేస్తున్నాడు. బాబీని తిరిగి అనాథాశ్రమంలో చేర్చడానికని..!?